అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 220 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శుక్రవారం 06 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# రేవంత్ దూకుడుకు
# ఇక హైడ్రా మరింత స్పీడప్!



**అక్షరవిజేత తెలంగాణ :** మంచి తలిస్తే దైవం ఎప్పుడూ అండగా నిలుస్తుందని అంటుంటారు. బహుషా.. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయంలోనూ అదే జరుగుతున్నట్లుగా అనిపిస్తోంది. ఆయన ఏ పనికి సంకల్పించినా.. ఏదో ఒక రూపంలో మాత్రం కలిసివస్తూనే ఉంది. ప్రతిపక్షాలు ఓ వైపు విమర్శల దాడి చేస్తున్నా.. చివరకు కాలం కూడా రేవంత్‌కు అండగా నిలుస్తోందని చెప్పొచ్చు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో వరుసగా దూకుడు నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు రేవంత్. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెరువులను, కుంటలను కాపాడేందుకు ఆయన మరో కీలక వ్యవస్థకు రూపకల్పన చేశారు. అక్రమ కట్టడాల కూల్చివేయడమే లక్ష్యంగా హైడ్రాకు పురుడు పోశారు. దానికి సీనియర్ ఐపీఎస్‌ను కమిషనర్‌గా నియమించారు. చెరువులను ఆక్రమించి.. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా వెలిసిన కట్టడాలను కూల్చడమే ఈ హైడ్రా ప్రధాన ఉద్దేశం. హైడ్రాకు రూపుకల్పన చేయడమే తరువాయి.. ఆ తరువాతి రోజు నుంచే తన కార్యకలాపాలను ప్రారంభించింది. అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ వస్తోంది. మన పార్టీ, వేరే పార్టీ అని తేడా లేకుండా.. పేద, పెద్ద అనే భేదాలు లేకుండా.. అందరి భరతం పడుతోంది. అయితే.. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు విమర్శలు చేస్తూ వచ్చారు. హైదరాబాద్‌ను మరో బుల్డోజర్ నగరంగా మారుస్తున్నారంటూ కేటీఆర్ ఏకంగా కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. హైకమాండ్ నుంచి కూడా రేవంత్‌కే సపోర్టు లభించింది. కట్ చేస్తే.. రాష్ట్రంలో ఏటా విపత్తుకు కారణం నీటి వ్యవస్థలను కొల్లగొట్టడమే అనేది రేవంత్ రెడ్డి అభిప్రాయం. అందుకే.. చెరువులను కాపాడుకోవాలని, కుంటలను సంరక్షించాలని ఆయన సంకల్పించారు. అందుకే హైడ్రాను తీసుకొచ్చారు. అక్రమ కట్టడాలను కూల్చి మళ్లీ పాత చెరువులకు ప్రాణం పోసేందుకు నడుం బిగించారు. తాజాగా.. ఖమ్మం, వరంగల్ నగరాలను వరదలు ముంచెత్తాయి. ఇటు హైదరాబాద్‌లోనూ అక్కడక్కడ వరదలు ప్రజలను ఇబ్బందుల పాలుచేశాయి. ఇప్పుడు ఈ వరదలు కాస్త రేవంత్ రెడ్డి చేస్తుంది కరెక్ట్ అనే భావన అందరిలోనూ వచ్చింది . ఇష్టారాజ్యంగా చెరువుల, కుంటలను కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టినందుకే ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయని ఇటీవల ప్రెస్‌మీట్‌లో చెప్పుకొచ్చారు. వరదల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే కబ్జాలను తొలగించాల్సిందేనంటూ హుకుం జారీ చేశారు. అంతేకాదు.. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా తరహా వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలిచ్చారు. సో.. ఇప్పుడు వరదలు చూస్తున్న ప్రజలు కూడా రేవంత్‌కే మద్దతుగా నిలుస్తున్నారు. కబ్జాలు లేకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి కాలం కలసి వస్తోంది. హైదరాబాద్ లో కూల్చివేతలు ప్రారంభమైన తర్వాత భిన్నాభిప్రాయాలు వినిపించాయి. పేదల ఇళ్లు కూలుస్తున్నారన్న సెంటిమెంట్ ప్రయోగించేందుకు కొంత మంది రెడీ అయిపోయారు. అయితే ఇప్పుడు దానికికూడా అవకాశం లేకపోయింది. అసాధారణంగా వస్తున్న వరదలను తట్టుకునే శక్తి ప్రస్తుత నగరాలకు ఉండటం లేదని.. కబ్జా చేస్తున్న చెరువు.. నీరు పోయే మార్గాలను విస్తరించుకోకపోతే మొదటికే మోసం వస్తుందని తాజా వరదలు నిరూపించాయి. విజయవాడ, ఖమ్మం నగరాలకు వచ్చిన వరదలు హైదరాబాద్ కు వచ్చి ఉంటే ఎదుర్కోవడం అసాధ్యం. నాలుగేళ్ల కిందట.. రెండు, మూడు గంటల పాటు కురిసిన భారీ వర్షాలకు సగం హైదరాబాద్ అతలాకుతల మైపోయింది. వందల మంది కొట్టుకుపోయారు. అప్పటి ప్రభుత్వం నిస్సహాయంగా చూస్తూండిపోయింది. ఆ ఘటన తర్వాతైనా యుద్ధ ప్రాతిపాదికన చెరువుల కబ్జాల నుంచి బయటపడేయాల్సింది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగలేదు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట ఆయన చేయాలనుకున్న పని .. చెరువుల నుంచి కబ్జాల నుంచి బయటపడేయడమే. అలాగే మూసి ని హైదరాబాద్‌లో సంస్కరిస్తే.. ఓ పెద్ద ముప్పు తప్పినట్లే. అందుకే మూసి ప్రాజెక్టును కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎలా చూసినా రేవంత్ రెడ్డి .. హైడ్రా ప్రయత్నాలకు వంద శాతం సపోర్టు లభించడం ఖాయంగా కనిపిస్తోంది. దీని నష్టపోయే సామాన్యలకు%ా% వారికిఆ ఇళ్లను అమ్మిన వారి దగ్గర నుంచే పరిహారం ఇప్పిస్తే ఇంకా సంతోషిస్తారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలకు ఇక ఉచిత విద్యుత్..
### జీవో జారీ చేసిన సర్కారు




**అక్షరవిజేత తెలంగాణ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం గురువారం కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్‌ని సరఫరా చేయనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్‌పై విద్యుత్‌శాఖ జీవో జారీ చేసింది. మొత్తం 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన ఉచిత విద్యుత్‌పై ప్రకటన చేశారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం కంపెనీలకు అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థ లేదని.. రాష్ట్ర విద్యా వ్యవస్థ మారాల్సి ఉందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని.. అంతర్జాతీయంగా పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసిన సమయంలో చక్కగా సహకరించారని.. ఉపాధ్యాయులు ఎంత గొప్ప వారైతే సమాజం అంత గొప్పగా మారుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

## రోడ్డుపై పాలు పారబోసి పాడి రైతుల ధర్నా



**అక్షరవిజేత కల్వకుర్తి :** పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే చెల్లించాలని పాడి రైతులు రోడ్డెక్కారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గేట్ వద్ద కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా క్యాన్లలో ఉన్న పాలను రోడ్డుపై పారబోసి నిరసన తెలిపారు.

ప్రభుత్వరంగ సంస్థ అయిన విజయ డెయిరీకి పాలుపోస్తున్నామని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిల్లులు చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెండు నెలల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు.

## కొణతం దిలీప్ అక్రమ అరెస్ట్..
### సీసీఎస్ కార్యాలయానికి బీఆర్ఎస్ నేతలు



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, ప్రముఖ తెలంగాణవాది కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దిలీప్ అక్రమ అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. అసలు దిలీప్‌ను ఎందుకు అరెస్టు చేశారు..? ఏ కేసులో అరెస్టు చేయాల్సి వచ్చిందో చెప్పాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

క్రమంలో బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయానికి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పటోళ్ల కార్తీక్ రెడ్డి, మన్నె క్రిశాంక్, సతీశ్ రెడ్డి, వాసుదేవా రెడ్డితో పాటు పలువురు నాయకులు వచ్చారు. దిలీప్‌ను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని వారు పోలీసులను అడిగారు.

బీఆర్ఎస్ నేతలు సీసీఎస్ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వీడియోలు తీస్తున్న ఓ కెమెరామెన్ ఫోన్‌ను పోలీసులు దౌర్జన్యంగా లాక్కున్నారు. మీడియా ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు.

# ఇంట్లోకి వెళ్లడానికి వీలు లేకుండా ఉన్న మోరి

**-పిచ్చి మొక్కలతో నిండిపోయిన పరిస్థితి**
**-ఇంట్లోకి పాములు, తేళ్లు వచ్చే అవకాశం**
**-మా ఇంటి ముందు ఉన్న మోరి నిర్మాణాన్ని వెంటనే నిర్మించాలి**
**-అవుసుల బ్రహ్మచారి కుమారుడు లక్ష్మీనారాయణ చారి**





**అక్షరవిజేత, కోట్ పల్లి** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలోని అవుసుల బ్రహ్మచారి ఇంటి ముందు మోరి నడవడానికి వీలు లేకుండా ఏర్పడిందని అవుసుల బ్రహ్మచారి కుమారుడు లక్ష్మి నారాయణ చారి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం బార్వాద్ గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ చారి మీడియాతో మాట్లాడుతూ, మా ఇంటి ముందు మోరి పాడైందని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు మోరి మరమ్మత్తులను చేపట్టాలని అన్నారు. మా ఇంటి ముందు పిచ్చి మొక్కలు మొలిశాయని, పిచ్చి మొక్కల వలన మా ఇంట్లోకి పాములు తేళ్లు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు వెంటనే పాడైన మోరీని బాగు చేయించాలని, ఇంటి ముందు ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని ఆయన అన్నారు. ఇంటి ముందు మోరి నిండడంతో దోమలు ఈగలు ఎక్కువ కావడం వల్ల మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ లాంటి విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంటనే చొరవ తీసుకొని మా ఇంటి ముందు ఉన్న మోరీని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు.

# వినాయక చవితి సందర్భంగా శాంతి సమావేశం

**- మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై కె. మురళి.**





**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** మరికల్ పోలీస్ స్టేషన్లో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై మురళి ఆధ్వర్యంలో మరికల్ వినాయక మండపాల నిర్వాహకుల, యువకుల, మరియు పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... వినాయక చవితి పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని. ప్రజలంతా కలిసి ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. వినాయక మండపాల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. వినాయక మండపాల వద్ద నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని సీఐ, ఎస్సై లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సాహ కమిటీ సభ్యులు, యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి



**అక్షర విజేత సిద్దిపేట** బుధవారం రోజు రాత్రి సమయంలో సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోహెడ గ్రామ శివారులో ఉన్న ముంజ రాజేందర్ షెడ్డులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కోహెడ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా 12 మంది వ్యక్తులను వ్యక్తులు కలసి పేకాడుతుండగా ఏడుగురు వ్యక్తులు పారిపోయినారు, ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 15,100/- వేల రూపాయలు, 5 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు, కోహెడ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు దాన బోయిన కృష్ణ స్వామి .మునజ రమేష్ .కంది సత్యనారాయణ రెడ్డి.మేడ బోయిన సురేష్ .సుకుమార్ రావు.అఖిల్ రెడ్డి.నాగరాజు.
చిట్టి యాదగిరి.యధా అశోక్ .వేణు.గొట్టం తిరుపతి రెడ్డి. ముంజ సంపత్.

అందరి నివాసం కోహెడ ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# బట్ట ఫ్లెక్సీలను వాడదాం పర్యావరణాన్ని కాపాడదం

**అక్షర విజేత సిద్దిపేట** కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణంలోని ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులతో సమావేశం నిర్వహించడం జరిగింది.

సిద్దిపేట పట్టణ ప్రజలు పలు ప్రచారాలు,శుభాకాంక్షలు తెలిపే వంటి వాటికి ఇకపై నుండి ఫ్లెక్సీ ప్రింటింగ్ చేయుటకు తప్పనిసరిగా బట్ట ఫ్లెక్సీలను మాత్రమే వాడాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ ల కారణంగా పర్యావరణానికి హాని కలిగిస్తుందని కావునా బట్ట ఫ్లెక్సీలను మాత్రమే వాడాలని సిద్దిపేట పట్టణంలో ఉన్న అన్ని ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులకు తెలిపారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ముద్రించినట్లయితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వెంటనే ప్రింటింగ్ యజమానులకు నోటీసులు సైతం జారీ చేయాలని టి పి ఓ దేవరాజు ని ఆదేశించారు.

మరియు ప్రింటింగ్ యాజమాన్యం సైతం ఇతరులను ఎలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు ఉన్న వాటిని ముద్రించవద్దన్నారు . సిద్దిపేట పట్టణంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ యాజమాన్యం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే ప్రాంతాలు,ఎప్పుడు , ఎన్ని ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారో వాటి వివరాలు



తప్పనిసరిగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలన్నారు. మరియు పట్టణంలోని అన్ని ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ యాజమాన్యం సైతం బట్ట ఫ్లెక్సీలను వాడటానికి మున్సిపల్ వారికి సహకరిస్తామని తెలిపారు.

# నూతన చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**-గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.**
**-అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు.**
**- విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం.**



**అక్షర విజేత సిద్దిపేట** జిల్లా పరిషత్ హై స్కూల్ కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్.విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు,

డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని.విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.

సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన సిద్దిపేట టూ టౌన్ ఏఎస్ఐ రామయ్య, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఉమాదేవి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు డివిజన్ లో

# విద్యుత్ శాఖకు భారీ నష్టం



**అక్షర విజేత మరిపెడ:-** భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ డివిజన్ లో విద్యుత్తు శాఖకి తీవ్ర నష్టం వాటిల్లినట్టు కార్పొరేట్ కార్యాలయ చీఫ్ ఇంజనీర్ (నోడల్ అధికారి) కే ఎన్ గుట్ట వెల్లడించారు. ఈ భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలోనే అత్యధికంగా విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ పరిధిలోని మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి, బీచ్ రాజు పల్లి,సీతారాం తండా తో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పోల్స్,విరిగిన ట్రాన్స్ఫార్మర్స్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు,డిటిఆర్ లు వరదలకు దెబ్బతిన్నాయన్నారు.తోర్రుర్ డివిజన్ పరిధిలో మొత్తం 33 కేవీ 38స్తంభాలు,11కేవీ 366 స్తంభాలు,విరిగిపోయన్నారు.11మీటర్ల స్తంభాలు 400 స్తంభాలు రవాణా కావలిసిందన్నారు. 107 ట్రాన్స్ఫార్మర్స్ వరదల్లో మునిగిపోయాయి.స్తంభాలు ,ఏర క్షన్ చేయాలి మొత్తం సుమారు కోటి రూపాయలు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.ఆయన వెంట తొర్రుర్ డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్,మరీపెడ ఏ ఈ పావని సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాల అధ్యాపక బృందం పూలమాలతో నివాళులర్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్ల పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి అని అటువంటి ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైనటువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను విధ్యార్థులందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్ కుమార్,ఆదిలక్ష్మి,కవిత విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీచ రాజకీయాలకు తెరలేపిన బిఆర్ఎస్



**అక్షరవిజేత బయ్యారం** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల జరిగిన ఆస్తి,ప్రాణ నష్ట నివారణ చర్యల్లో పూర్తి స్థాయిలో పాల్గొంటున్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ పై యువజన కాంగ్రెస్ నాయకులు తాడబోయిన ప్రభాకర్ యాదవ్,కందుకూరి ప్రదీప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.తన స్వయంకృషితో చిన్న కాంట్రాక్టర్ స్థాయి నుండి ఎదిగిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన కూతురి పెళ్లి చేసిన కొడుకు పెండ్లి చేసిన జిల్లాలోని నిరుపేదలకు భోజనం పెట్టిన వ్యక్తి పొంగులేటి.ఏసమస్య వచ్చిన ప్రతి పేదవాడు ఆయన తలుపు తట్టి అయ్యా నాకు ఈ సమస్య ఉంది అంటే ఆసమస్యను ఆప్పటికపుడు తీర్చే గుణం ఉన్న నిజమైన నాయకుడు పొంగులేటి.ఖమ్మంలో హాస్పిటల్ పెట్టి పేదలకు వైద్య సహాయం చేస్తున్న వ్యక్తి పొంగులేటి అని తెలిపారు.పోతే ఈ వరదలకు సహాయం చేయాల్సింది100ల కోట్ల రెమ్యునరేషన్ తీసుకునే సినిమా వాళ్ళు,గత10సంవత్సరాలు అధికారం లో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం అని తెలిపారు.అసలు ఇప్పటి వరకు వరదల గురించి స్పందించని ప్రతిపక్ష నేత,అమెరికా లో ఎంజాయ్ చేస్తున్న కేటీఆర్ కి ఇంతటి వరదల్లో కూడా నిత్యం జనాల మధ్యనే ఉంటున్న పొంగులేటి గురించి మాట్లాడే అర్హత లేదు అని అన్నారు.మీలాగా సహాయం కొంత దానికి సంబంధించిన ప్రమోషన్స్ కొండత చేసుకునే నాయకుడు కాదు పొంగులేటి అని తెలిపారు.ఆయన సహాయం చేసిన ఆనవాళ్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీలో ఏదోక విధంగా ఉంటాయి.ఆయన మంత్రిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ మొన్న పాలేరు నియోజకవర్గం లో వరదల్లో కొట్టుకపోయి మరణించిన మైనారిటీ దంపతుల ఇద్దరి కుమారుల భాద్యతలు పూర్తిగా తాను తీసుకున్న వ్యక్తి పొంగులేటి అని ఈ సందర్భంగా తెలిపారు.మరి కనీసం నిన్న మంది మర్భాలం తోటి ఆహా,ఓహెూ అంటూ ఖమ్మం వచ్చిన హరీష్ రావు అండ్ కో కనీసం ఆయన కుటుంబాన్ని కానీ మొన్న పురుషోత్తాయగూడెం దగ్గర కార్ తో పాటు వరదల్లో కొట్టుక పోయి మరణించిన యువ శాస్త్రవేత్త నునావత్ అశ్విని కుటుంబాన్ని పరామర్శించిన పాపనా పోలేదు కానీ వీళ్ళు పొంగులేటి గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలుకుతున్నట్టు ఉంది అని తెలిపారు.చివరగా రాష్ట్రం లో ఉన్న మొత్తం బిఆర్ఎస్ వాళ్లకు పొంగులేటి గురించి మాట్లాడే నైతిక హాక్కే లేదు.మీరెం చేశారో చెప్పకుండా చేసే వాళ్ళ పై మాట్లాడుతూ మీడియా అటెన్షన్ మీ వైపు తిప్పుకోవాలని దుర్బుద్ధి తప్ప మీరు చేసేది ఎం లేదు అన్నారు.చివరగా సిఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ రాష్ట్రాన్ని దోసుకున్న సొమ్మెూలోంచి 2వేల కోట్లు ఇవ్వమనాడు.మరి పొంగులేటి ఏ రాష్ట్రాన్ని దోచుకున్నారు చెప్పగలరా ఈసో కాల్డ్ నాయకులు.అలాగే ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు రాష్ట్ర అభివృద్ధికై పాటు పడుతుంటే ముఖ్యంగా ఖమ్మం పట్టణం లోని వరద సహాయక చర్యల్లో నిరంతరం పాల్గొంటుంటే వారికి సహకరించిలసింది పోయి వారిపై అసభ్య పదజాలంతో విమర్శించడం బిఆర్ఎస్ నాయకులకు తగదని హితవు పలికారు.

## భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి - మైత్రి సాయిలు బీఎస్ పి మండల అధ్యక్షుడు.

**అక్షరవిజేత,కంగ్టి :** మండల కేంద్రమైన కంగ్టి బి ఎస్ పి మండల అధ్యక్షుడు మేత్రి సాయిలు విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు స్పందించి ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంగ్టి మండలంలోని పలు ప్రాంతాల్లో ఇండ్లు కూలిపోవడం మరియు రోడ్లు కాలువలను తలపిస్తూన్నాయి, మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలో కంగ్టి నుండి తడ్కాల్ వైపుగా వెళ్లే రోడ్డు మరి అద్వానంగా మారిందని ప్రభుత్వం దీనిపైన చర్యలు తీసుకోవాలని వెంటనే రోడ్డు మరమ్మత్తులు ప్రారంభించాలని అలాగే ఇండ్లు కోల్పోయిన పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేయాలని మరియు అవసరమైతే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు కేటాయించాలని అన్నారు రోడ్ల పరిస్థితి ఇలానే ఉంటే అనేకమంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ద్విచక్ర వాహనం మీద ప్రయాణించేవారు కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి మరమ్మత్తులు ప్రారంభించాలని



కోరడమైనది రోడ్లు మరమ్మతులు చేయడం మూలంగా అనేక మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడినవారు అయితరు అని అన్నారు. గౌరవ గౌరవ ఎమ్మెల్యే గారు ఈ విషయంపై వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




**అక్షర విజేత,మంచిర్యాల ప్రతినిధి:** లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల అక్షయ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని కన్నెపల్లి మండలం లోని జంగంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కే. అన్నపూర్ణ, ఎం .లలిత రూమ్ టు రీడ్ సుచరితలను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అక్షయ ప్రెసిడెంట్ లయన్ కరుణాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ

**-మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే.**

**-మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి.**

**-మౌనం వీడితే మహిళా గెలిచినట్లే, మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు.**

**- సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి.**




**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

మహిళా పోలీస్ స్టేషన్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ సెంటర్, భరోసా సెంటర్, కు కౌన్సిలింగ్ గురించి వచ్చే మహిళల ఉపాధి లేనివారికి ఉపాధి కలిగించడం గురించి పోలీస్ కమిషనర్ ఆసక్తిగల 62 మంది మహిళలకు సిద్దిపేట పట్టణం కోటిలింగాల టెంపుల్ ఆవరణలో ఉన్న ఆంధ్ర బ్యాంక్ వారి యొక్క సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రంలో ఎంబ్రాయిడింగ్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిపై శిక్షణ ఇప్పించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జూలై 1 నుండి భారత దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలు చేయడం జరుగుతుంది సంబంధిత బాధితులకు మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది.

మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన లివెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.

ఫోక్సో, లైంగిక వేధింపుల గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న భరోసా సెంటర్.మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు.లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు, వారికి భరోసా కేంద్రం, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.

స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 5 వరకు 1239 వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 1210 కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

# సిద్దిపేట్ పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ అశ్రిత్ కుమార్

**అక్షర విజేత సిద్దిపేట** ఫేస్ బుక్ కామెంట్ ద్వారా తెలిపిన సమస్యకు స్పందించిన కమిషనర్.

మొదటగా ఉదయాన్నే పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల హాజరు పరిశీలించి ప్రతి ఇంటికి చెత్త సేకరణకు వెళ్ళే చెత్త వాహనాల డ్రైవర్ లకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం వార్డులలో కి వెళ్ళే చెత్త వాహనం తప్పనిసరిగా ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ జరిగేలా చూడాలని ప్రతి ఇంటికి మన చెత్త వాహనం తప్పనిసరిగా వెళ్ళాలని ఆదేశించారు. అనంతరం సోషల్ మీడియా లో ఫేస్ బుక్ లో కామెంట్ ద్వారా కమిషనర్ దృష్టికి వచ్చిన సమస్యను పరిగణలోకి తీసుకుని నేరుగా సమస్య తెలిపిన ప్రాంతం వద్దకు వెళ్ళారు. వి మార్ట్ వెనక వైపున వర్షం కారణంగా నీరు నిలిచాయని రోడ్డు లేకపోవటం తో రవాణాదారులకు ఇబ్బందిగా ఉందని ఫేస్ బుక్ లో కామెంట్ ద్వారా శేఖర్ గౌడ్ అనే వ్యక్తి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి వాహనం ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. తప్పనిసరిగా ప్రతి రోజు చెత్త వాహనం రావాల్సిందేనని చెత్త సేకరణ సమయానికి చేయకపోతే ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. ఫేస్ బుక్ కామెంట్ కి స్పందించి నేరుగా తమ వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

అనంతరం 7 వ వార్డులో పర్యటించారు. వార్డులో పలు సమస్యలను కమిషనర్ దృష్టికి కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి తీసుకువచ్చారు. వార్డులో కొన్ని ప్రాంతాల్లో నూతన సి సి రోడ్లు వేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో రిలయన్స్ స్మార్ట్ వారి కవర్ లు,పేపర్ లు బయట ఉండటం గమనించి వెంటనే వాటిని తొలగింప చేయించారు. మరోసారి చెత్తను బయట వేయకూడదని చెత్త డబ్బాలో వేసుకొని ప్రతిరోజు వచ్చే



కమర్షియల్ వేస్ట్ కలెక్షన్ వాహనానికి మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు.

వార్డులో ఖాళీ స్థలాలలో చెత్త ఉండటం గమనించి ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గృహాల వారికి బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయకూడదని అవగాహన కల్పించి ఒకవేళ ఎవరైనా బయటి వ్యక్తులు వేసినట్లు గమనిస్తే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయటం వలన దోమలు,ఈగలు వ్యాప్తి చెంది వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. అనంతరం 25 వ వార్డులో పర్యటించారు కౌన్సిలర్ గుండ్ల యోగేశ్వర్ సి సి రోడ్లు కొరకై కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి,గుండ్ల యోగేశ్వర్ మరియు మున్సిపల్ అధికారులు ఏ ఈ లు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి కళాబృందం వారిచే, మూఢనమ్మకాల పై గ్రామాలలో సదస్సులు

**అక్షర విజేత నర్సంపేట/** జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐ పి ఎస్ ఆదేశాల మేరకు సాయంత్రం 7:10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధబీర్ పేట్ గ్రామంలో కొత్త చట్టాలను తెలియపరుస్తు, గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్తు చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో,డయల్100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని,తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి చెప్పినారు



ఈ కార్యక్రమానికి ఖానాపూర్ పి ఎస్ సిబ్బంది కళాబృందం ఇంచార్జి శ్రీమతి నాగమణి , సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య , శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు సుమారు 300 మంది పాల్గొన్నారు.

# బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** జైనూర్ మండలంలో ఆదివాసి మహిళపై అత్యాచారయత్నం, హత్యాయత్నం చేసిన ముగ్ధాం అనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. తాండూర్ మండల కేంద్రంలో గురువారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో మహిళలకు పట్టపగలే రక్షణ కరువైందని అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. విచక్షణారహితంగా దాడి చేసి రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లుగా చిత్రీకరించేందుకు కుట్ర చేసిన ముగ్ధాంకు కఠిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు!!



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చెందిపాఠశాలలోసర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండి లో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు దయానంద రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించడం జరిగింది. అనంతరంసర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని కీర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట రామారావు,అరుణ, సంతోష్ కుమార్, షాబుద్దీన్,గౌరీశంకర్ శర్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు పుష్ప, నారాయణ రావు , మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## సిఐ రాజేందర్ రెడ్డి.

**-జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు**



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** గురువారం ఉదయం మరికల్ పోలీస్ స్టేషన్లో మరియు ధన్వాడ పోలీస్ స్టేషన్లో, పొలిటికల్ లీడర్స్, మరియు గణేష్ మండప నిర్వాహకులు,హిందూ,ముస్లిం మత పెద్దలందరితో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రాజేందర్ రెడ్డి , ఎస్సై మురళీ, ధన్వాడ ఎస్సై రమేష్ లు మాట్లాడుతూ.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు మరియు మిలద్ ఉన్ నబి పండుగల సందర్భంగా హిందూ, ముస్లిం ప్రజలంతా కులమతాలకు అతీత ంగా పండుగలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని తెలిపారు. మరికల్ మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో వినాయక విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని **https://policeportal.tspolice.gov.in/index.htm** పోలీస్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేసుకోవాలని, అలా నమోదు చేసుకోవడం వల్ల ఏక్కడ ఇలాంటి సమస్య తలెత్తిన వెంటనే చేరుకొని పరిష్కరించడం జరుగుతుందని అందుకొరకు తప్పకుండా గణేష్ విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ ఫోర్టల్ లో నమోదు చేసుకోవాలని కోరారు. మరికల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు.




ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పండగలను ప్రజలంతా సామరస్యంగా జరుపుకోవాలని అధికారులు తెలిపారు. మత పెద్దల సలహాలు సూచనలు స్వీకరించడం జరిగిందని పై అధికారులకు తెలుపడం జరుగుతుందని, పండగల సమయంలో ప్రజలంతా సంయమానం పాటించాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో ఒక మతాన్ని కవర్గాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని అలాంటి పోస్టులు చేసే వారిపై గ్రూప్ అడ్మిన్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయాల్ 100 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు, లోకల్ లీడర్స్, మండల అదిరులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యా బోధన చేయాలి

**-ఏ దేశ భవిష్యత్తు అయిన తరగతి గదుల్లోనే ప్రారంభం అవుతుంది**

**-సమాజానికి ఉపయోగపడే గురువుకు మన సమాజంలో ఎంతో గుర్తింపు**

**-విద్యాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యా బోధన చేయాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, వందేమాతర గీతం ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది ఉపాధ్యాయులకు శాలువా, మెమోంటో, ప్రశంస పత్రాలతో శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, పరిగి, తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి లతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ఎన్నో అద్భుతాలను సృష్టించారన్నారు. ఆ మహనీయులను స్మరించుకుంటూ విద్య పట్ల ఆసక్తిని పెంచాలని సభాపతి తెలిపారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే నానుడి ఉంది అంటే ఉపాధ్యాయుల పట్ల సమాజంలో ఎంత గౌరవం ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఏ దేశ భవిష్యత్తు అయిన తరగతి గదుల్లోనే ప్రారంభమవుతుందని, సమాజానికి ఉపయోగపడే గురువుకు మన సమాజంలో ఎంతో గుర్తింపు ఉంటుందని, జీవితాలను మలుపుతిప్పే శక్తి గురువులకే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మనకు విద్యాబోధనలు అందించి, మన ఎదుగుదలకు కారకులైన గురువులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెబుతూ... తను చదువుకున్న రోజుల్లోనీ జోసెఫ్, లెక్కల మాస్టారును స్పీకర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యాబుద్ధులను నేర్పించి ఆర్థికంగా, రాజకీయంగా, ఉన్నత స్థాయి ఉద్యోగులుగా తీర్చి దిద్దిన ఘనతఉపాధ్యాయులదేనని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 26 వేల పాఠశాలల్లో 20 లక్షల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, ఇందులో ఎక్కువగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకుంటారని ఆయన తెలిపారు. విద్యాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్లో 21 వేల కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని స్పీకర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో 20 ఎకరాలకు స్థలానికి తగ్గకుండా భూములను ఎంపిక చేసి సమీకృత పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని ఆయన అన్నారు. ప్రైవేటు రంగాలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ.. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేందుకు త్రిసభ్య విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెల కోల్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చదువుతున్నారని, పరిశ్రమలు రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఆడపిల్లలు కూడా విద్య పట్ల ఆసక్తిని పెంచుకోవడంతో పాటు ఉద్యోగాల్లో రాణించేందుకు ముందుకు రావాలని స్పీకర్ సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... జీవితంలో విద్యకు మించింది ఏది లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని, మార్పులకు అనుగుణంగా తమ జీవితాలను గొప్పగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. దేశ రూపు రేఖలు మార్చాలంటే విద్య వల్లనే సాధ్యమని చెప్పిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు మొట్టమొదటి గురువు తన తల్లియేనని ఆయన అన్నారు. జిల్లాలోని 951 పాఠశాల ఉండగా ఇప్పటికే 250 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని , మిగతా పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను రోడ్డు పాలు చేసిన రేవంత్ సర్కార్

**-అయోమయంలో విద్యార్థుల భవిష్యత్తు**

**-ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు**

**-ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్**




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు అవుతున్నప్పటికి అకాడమిక్ మధ్యలో సాంఘిక సంక్షేమ కళాశాలల్లో పని చేసే సబ్జెక్ట్ అసోసియేట్స్, పార్ట్ టైమ్ అధ్యాపకులను అందర్నీ తొలగిస్తూ ఈనెల 3న ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని అన్నారు. కారణాలు ఏమీ చెప్పకుండానే ఉన్నపలంగా ఈ తొలగింపులు చేపట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ కాలేజీల్లో పనిచేస్తున్న దాదాపు 250 మంది సబ్జెక్ట్ అసోసియేట్స్, 4,500 మంది పార్ట్ టైమ్ అధ్యాపకులు, టీచర్ల తో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా వారిపై ఆధారపడి వుండే వేలాదిమంది రోడ్డున పడ్డారని, లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసే విధంగా వారి జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుతూ వారిపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు. గురుకులాలను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తూ గురుకులలో మెరుగైన నాణ్యమైన విద్యతో పాటు వసతులు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులను ఏర్పాటు చేయకపోగా ఉన్న ఉపాధ్యాయులను తొలగించడం చాలా సిగ్గు చేటని, ఈ ఉపాధ్యాయులందరిని గురుకుల బోర్డు నిర్వహించిన వ్రాత పరీక్షలో, మౌఖిక పరీక్షలో, డెమోలో నెగ్గిన తర్వాతే విధుల్లో చేర్చుకున్నారని, ఇపుడు వారిని ఏ కారణంగా తొలగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ ఉత్తర్వులు వెనక్కి తీసుకొని ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాకేష్, నరేష్, మహేష్, శ్రీకాంత్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు
# ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు!

**-తాజా మాజీ జెడ్పిటీసి పబ్బ మహేష్ గుప్తా!!**





**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలోని విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయునిలు మరియు ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు అని శివంపేట మండల సంఘ సేవకులు,తాజా మాజీ జెడ్పిటీసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి అజ్ఞానమనే అందాకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను పోషిస్తున్న మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరొక్కసారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు అని శివంపేట మండల జెడ్పిటీసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

# వినాయక ఉత్సవాలను శాంతియుతగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఎస్ ఐ ఎం డి ఆసిఫ్



**అక్షర విజేత నంగునూరు:-** జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ గారి ఆదేశానుసారం వినాయక మండపాల ఆర్గనైజర్లు మరియు కార్యవర్గ సభ్యులతో నంగునూరు ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో లక్ష్మప్ప, తహసిల్దార్ సరిత, రాజగోపాల పేట ఎస్ఐ ఆసిఫ్ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ

వినాయక మండపాల వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి పర్మిషన్ తీసుకోవాలిభిన్నత్వంలో ఏకత్వంలో పండుగలు నిర్వహించుకోవాలి శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవడం మంచి సంస్కృతిపోలీస్ డిపార్ట్మెంట్ తరఫున నిఘ సహాయ సహకారాలు అనునిత్యం ఉంటాయివినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల యజమానులు, వివిధ యువజన సంఘాల సభ్యులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.గణపతిని ప్రతిష్టించుకునే ఆర్గనైజర్లు కమిటీ మెంబర్లు పోలీస్ పోర్టల్ ద్వారా లింక్ ద్వారా పోలీసు వారిచే అనుమతి తీసుకోవలసి సూచించారు శాంతిభద్రతలకు భంగం కలిగించని, రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ప్రదేశాలలో మాత్రమే వినాయకులను ఏర్పాటు చేసుకోవాలి,వినాయక ప్రతిష్ట నుండి నిమజ్జనం పూర్తయ్యేంత వరకూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్గనైజర్లు వినాయక మహోత్సవం సందర్భంగా ఏ సమస్య ఉన్నా వాట్సాప్ లో మెసేజ్ చేస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అన్ని మతాల వారు కలసి పండుగ జరుపుకోవడం సిద్దిపేట పట్టణంలో గొప్ప ఆచారమని తెలిపారు. పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. వినాయకుని మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలి. విగ్రహం యొక్క స్టేజి కింద ఎలాంటి వస్తువులు ఉంచరాదు.మండపాల వద్ద తగినంత సంఖ్యలో స్థానిక సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించి భక్తులను క్రమబద్ధీకరించే విధంగా చూడవలెను.గణేష్ మండపాలను మంచి నాణ్యత కలిగిన వస్తువుల తో ఏర్పాటు చేయవలెను మండపం మూడు వైపులా టార్పాలిన్ తో కప్పవలెను.మండపాలకు నాణ్యత కలిగిన వైరుతో కరెంట్ కనెక్షన్ ఇవ్వవలెను. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఉండకూడదు.ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలిగించరాదు. గణేష్ మండపం వద్ద ముగ్గురు వాలంటీర్లు 24 x7 తప్పకుండ కాపలా ఉండాలని ఉండాలని సూచించారు. మండపాలలో అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండదు. మండపాల వద్ద టపాకాయలను ఇతర మందుగుండు సామాగ్రిని ఉంచరాదు. మండపం దగ్గర పూజా సమయాలలో భక్తుల వాహనాలను సరైన పద్దతిలో పార్కింగ్ చేయాలి. వినాయక విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రసు, సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి. ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న తర్వాత వచ్చిన మొదటి పేజీలో వచ్చిన సమాచారాన్ని 2 x 2 సైజులో ఫ్లెక్సీ తయారుచేసుకొని మండపం ఎదురుగా ఉంచాలి.

మహ్మదీయ ప్రార్ధన నమాజ్ సమయంలో లౌడ్ స్పీకర్లు వాడరాదు. విగ్రహాల దగ్గర బాక్స టైప్ స్పీకర్లను మాత్రమే వాడాలి ముందుగా పర్మిషన్ తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉదయం 0600 గం: ల నుండి రాత్రి 10:00 వరకు స్పీకర్లను మాత్రమే వాడాలి, స్పీకర్ సౌండ్ మోతాదులో నే ఉండాలి, ఇతరులకు ఇబ్బంది. కలుగకుండా చూడాలి, భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. లౌడ్ స్పీకర్లు విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు ప్రార్ధన మందిరాలకు, ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదు. గణేష్ మండపము ఇనుప రేకులతో ఉండాలి చుట్టూ బ్యారికేటింగ్ కట్టాలి.మండపాల వద్ద వాటర్ డ్రమ్ము మరియు ఇసుక తప్పకుండా ఉంచవలెను.మద్యంసేవించకూడదు. మద్యం సేవించి మండపాల వైపు రాకూడదు,. మహిళల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలి. మండపాలలో మరియు చుట్టూ తగినంత వెలుతురు ఉండేలా చూడాలి, విద్యుత్ కోత సమయాల్లో టార్చ్ లైట్లు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు విధిగా ఏర్పాటు చేసుకోవాలి. రెచ్చగొట్టే పోస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు. మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో మరియు ఎలాంటి సమాచారమైన పోలీసు వారికి విధిగా తెలియపరచాలి. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు. విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను. పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలని సూచించారు ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ మూర్తి, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు, కన్వీనర్లు, మండపాల నిర్వాహకులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామంలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు

## -తృణధాన్యాలే ఆరోగ్యానికి మేలు



**అక్షర విజేత నంగునూరు** నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో సిరిధాన్యాలలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాలు మెండుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు అని అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప అన్నారు. సిరిధాన్యాలలో ఐరన్, ప్రొటీన్, యాంటీఆక్సిడెంట్లు, డైటరీ ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఫోలేట్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి అన్నారు. ఇందులో అధికంగా ఉండే ఐరన్ కంటెంట్ గర్భధారణం సమయంలో రక్తలేమి సమస్యను దూరం చేస్తుంది అన్నారు. సిరిధాన్యాలలోని డైటరీ ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. జస్టేషనల్ల్ డయాబెటిస్‌లో బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. చిరుధాన్యాలలోని కాల్షియం, ఫోలెట్ పిండం అభివృద్ధికి సహాయపడుతుంది. మెగ్నీషియం, పొటాషియం బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి అన్నారు. గర్భిణీ స్త్రీలు సిరిధాన్యాలు తీసుకుంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు అన్నారు. పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది అన్నారు పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది అన్నారు.సిరిధాన్యాలలో ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది. గర్భధారణ సమయంలో ఫోలెట్ కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ఇది నాడీ కణాల నిర్మాణానికి తోడ్పడుతుంది అన్నారు, వాటి అభివృద్ధికి సహాయపడుతుంది. ఫోలెట్ స్పినా బిఫిడా వంటి న్యూరల్ ట్యూబ్ లోపాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది అన్నారు.

ప్రీ మెచ్యూర్ బర్త్ ప్రమాదాన్ని నివారిస్తుంది అన్నారు.ప్రీ మెచ్యూర్ బర్త్ ప్రమాదాన్ని నివారిస్తుంది అన్నారు.సిరిధాన్యాలలో మెగ్నీషియం మెండుగా ఉంటుంది. మెగ్నీషియం కండరాలను సడలించడంలో సహాయపడుతుంది. ప్రీ మెచ్యూర్ బర్త్ ప్రమాదాన్ని నివారిస్తుంది. క్రానిక్ హైపర్ టెన్షన్ ముప్పు తగ్గిస్తుంది. ఇది తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యానికిమేలుచేస్తుందన్నారు.ప్రెగ్నెన్సీ సమయంలో చాలామంది మహిళలు రక్తలేమి సమస్యతో బాధపడుతుంటారు అన్నారు. సిరధాన్యాలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది గర్భధారణ సమయంలో రక్తహీనత సమస్యకు చెక్ పడుతుందన్నారు. ఐరన్ శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళ్లే ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేసి ,అలసట, బలహీనతను దూరంచేస్తుందన్నారు.ప్రెగ్నెన్సీ టైమ్‌లో.పేగుల కదలకలు సాధారణం కంటే నెమ్మదిగా ఉంటాయి. దీని కారణంగా గర్భధారణ సమయంలో మలబద్ధకం సమస్య ఎక్కుగవగా ఉంటుందని. సిరిధాన్యాలలో డైటరీ ఫైబర్ మెండుగా ఉంటుంది కాబట్టి ఇదిజీర్ణక్రియకుమేలుచేస్తుందన్నారుకడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణసమస్యలుదూరంఅవుతాయి.ప్రెగ్నెన్సీ సమయంలో తల్లిఆరోగ్యానికి, బిడ్డ ఎదుగుదలకు.పోషకాలు ఎంతో అవసరం అని అన్నారు మిల్లెట్స్‌లో పోషకాలు మెండుగా ఉంటాయని వీటిలో విటమిన్ ఇ, బి-కాంప్లెక్స్ ఉంటాయి. థయామిన్, నియాసిన్, రిబోఫ్లావిన్, పాంతోతేనిక్ యాసిడ్, పిరిడాక్సిన్ వంటి పోషకాలు చిన్న మొత్తంలో ఉంటాయి.చిరుధాన్యాలలో మెగ్నీషియం, మాంగనీస్, ఐరన్, ఫాస్పరస్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి కాబట్టి ఇవి కడుపులో బిడ్డ ఎదుగుదలకు తోడ్పడతాయి అన్నారు.తృణధాన్యాలు పదివేల సంవత్సరాలుగా మానవ ఆహారంలో ఒక భాగం. అయితే ఆధునిక ఆహారం మనజీవితాల్లోకి చేరడంతో ప్రకృతి ప్రసాదితాలను పక్కకు పెట్టాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం మరికల్ మండలంలో, పీస్ ఏంజెల్, గౌతమ్ మోడల్ హై స్కూల్ ( ఎక్స్ రోడ్) ప్రతిభ హై స్కూల్, నోబెల్ టాలెంట్ హై స్కూల్, రిషి హై స్కూల్, శ్రీ భారతి హై స్కూల్, శ్రీవాణి హై స్కూల్, మరియు ప్రభుత్వ బాలుర, బాలికల , ఉర్దూ మీడియం పాఠశాలల్లో విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సర్వే పల్లి రాధాకృష్ణన్ యొక్క గొప్పతనాన్ని తాను చేసినటువంటి సేవ కార్యక్రమాలను చ్కున్యంగా వివరించారు. అనంతరం విద్యార్థులు తాము చక్కగా గీసినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలను ఆవిష్కరించారు, విద్యార్థులు చక్కగా ఉపన్యాసాలు వినిపించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్స్, పీస్ ఏంజెల్ హై స్కూల్ యందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..





**అక్షర విజేత/మరికల్/ధన్వాడ** పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పీస్ ఏంజెల్ హై స్కూల్ నందు మరియు గౌతమ్ మోడల్ హై స్కూల్ (లాల్కోట్ ఎక్స్ రోడ్) యందు, ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క చిత్రపటాలను చాలా అద్భుతంగా గీయడం జరిగింది, అదేవిధంగా విద్యార్థులు చక్కగా ఉపన్యాసాలు ఇవ్వడం విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, తమకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులకు విద్యార్థులు సన్మానించారు, అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసు కుంటూ విద్యార్థులకు మిఠాయి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం, పీస్ ఏంజెల్ పాఠశాల కరస్పాండెంట్ కె.మల్లేష్, డైరెక్టర్ కె.తిరుపతయ్య, ప్రిన్సిపల్ రఘు జీవన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు



**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ సార్ మాట్లాడుతూ గొప్ప అధ్యాపకుడిగా, తత్వవేత్తగా, దేశానికి రెండవ రాష్ట్రపతిగా, భాగరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన విశేష సేవలు మరువలేనివన్నారు. విద్యార్థులందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురువు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో శిష్యుడి చేయూత..!

**-ఉపాధ్యాయ దినోత్సవం రోజు అరుదైన సంఘటన**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** గురువు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చలించిపోయిన శిష్యుడు చేయూతనందించిన అరుదైన సంఘటన ఉపాధ్యాయ దినోత్సవం రోజు చోటుచేసుకుంది. తనకు పాఠాలు నేర్పిన గురువు ఉపేందర్ ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న శిష్యుడు గుంత రవి కిరణ్ తనకు పాఠాలు నేర్పిన గురువుకు ఎలాగైనా చేయూత నందించాలనే సంకల్పంతో..ఉపాధ్యాయ దినోత్సవం రోజు గురువుకు కానుకగా సైకిల్ మరియు నిత్యవసర వస్తువులు, దుస్తువులను అందించి..తనకు చదువు నేర్పిన గురువుల పట్ల ఉన్న భక్తిని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రవి కిరణ్ మాట్లాడారు. గురువు దైవంతో సమానమని, అలాంటి గురువులకు ఎంత చేసిన తక్కువేనన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజు తన గురువుకు చేయూతనందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీధర్, కలకొండ వెంకటేశ్వర్లు, ఎండి ఖదీర్, చల్లగురుల సుధాకర్ లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

**-వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 29 వార్డ్ అయిన కన్నెలాల్ బాగ్ కాలనీకి చెందిన మనోహర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ మధుకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోమిన్ పేట్ బాయ్స్ హై స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత మోమిన్ పేట్** సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజులు పురస్కరించుకొని మోమిన్ పేట్ మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు గురువారం మోమిన్ పెట్ హైస్కూల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుతున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ సెప్టెంబర్ 5 1888న జన్మించాడని పేర్కొన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ ఉత్తమ ఉపాధ్యాయుడని ఆయన సమాజానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన ని పురస్కరించుకొని ఉపాధ్యాయ ఉత్సవాన్ని జరుపుకుంటాము అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడిగా పనిచేసి మొదటి ఉపరాష్ట్రపతి 1952 నుండి 62 వరకు భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడని అన్నారు భారతీయ రాజకీయ శాస్త్రవేత్త, రాజనీతిజ్ఞుడు అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** వినాయక మండపాల వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి పర్మిషన్ తీసుకోవాలి.శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవడం మంచి సంస్కృతి. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల యజమానులు, వివిధ యువజన సంఘాల సభ్యులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలిఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ

గణపతిని ప్రతిష్టించుకునే ఆర్గనైజర్లు కమిటీ మెంబర్లు హెచ్ టి టి పి://పోలీస్ పోర్టల్ టీఎస్ పోలీస్ గాట్ ఇన్. లింక్ ద్వారా పోలీసు వారిచే అనుమతి తీసుకోవలసి సూచించారు .

శాంతిభద్రతలకు భంగం కలిగించని, రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ప్రదేశాలలో మాత్రమే వినాయకులను ఏర్పాటు చేసుకోవాలి,వినాయక ప్రతిష్ట నుండి నిమజ్జనం పూర్తయ్యేంత వరకూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్గనైజర్లు వినాయక మహోత్సవం కార్యక్రమంలో ఏ సమస్య ఉన్నా వాట్సప్ లో మెసేజ్ చేస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అన్ని మతాల వారు కలసి పండుగ జరుపుకోవడం సిద్దిపేట పట్టణంలో గొప్ప ఆచారమని తెలిపారు.

పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. వినాయకుని మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలి. విగ్రహం యొక్క స్టేజి కింద ఎలాంటి వస్తువులు ఉంచరాదు.మండపాల వద్ద తగినంత సంఖ్యలో స్థానిక సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించి భక్తులను క్రమబద్ధీకరించే విధంగా చూడవలెను.గణేష్ మండపాలను మంచి నాణ్యత కలిగిన వస్తువుల తో ఏర్పాటు చేయవలెను. మండపం మూడు వైపులా టార్పాలిన్ తో కప్పవలెను. మండపాలకు నాణ్యత కలిగిన వైరుతో కరెంట్ కనెక్షన్ ఇవ్వవలెను. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఉండకూడదు.ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలిగించరాదు. గణేష్ మండపం వద్ద ముగ్గురు వాలంటీర్లు 24 ×7 తప్పకుండ కాపలా ఉండాలని ఉండాలని సూచించారు. మండపాలలో అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండదు. మండపాల వద్ద టపాకాయలను ఇతర మందుగుండు సామాగ్రిని ఉంచరాదు. మండపం దగ్గర పూజా సమయాలలో భక్తుల వాహనాలను సరైన పద్ధతిలో పార్కింగ్ చేయాలి. వినాయక విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రసు, సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి. ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న తర్వాత వచ్చిన మొదటి పేజీలో వచ్చిన సమాచారాన్ని 2 × 2 సైజులో ఫ్లెక్సీ తయారుచేసుకొని మండపం ఎదురుగా ఉంచాలి.మహ్మదీయ ప్రార్థన నమాజ్ సమయంలో లౌడ్ స్పీకర్లు వాడరాదు. విగ్రహాల దగ్గర బాక్స్ టైప్ స్పీకర్లను మాత్రమే వాడాలి ముందుగా పర్మిషన్ తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉదయం 0600 గం: ల నుండి రాత్రి 10:00 వరకు స్పీకర్లను మాత్రమే వాడాలి, స్పీకర్ సౌండ్ మోతాదులో నే ఉండాలి, ఇతరులకు ఇబ్బంది. కలుగకుండా చూడాలి, భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. లౌడ్ స్పీకర్లు విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు ప్రార్థన మందిరాలకు, ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదు.

గణేష్ మండపము ఇనుప రేకులతో ఉండాలి చుట్టూ బ్యారికేటింగ్ కట్టాలి.మండపాల వద్ద వాటర్ డ్రమ్ము మరియు ఇసుక తప్పకుండా ఉంచవలెను.మద్యం సేవించకూడదు. మద్యం సేవించి మండపాల వైపు రాకూడదు,. మహిళల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలి. మండపాలలో మరియు చుట్టూ తగినంత వెలుతురు ఉండేలా చూడాలి, విద్యుత్ కోత సమయాల్లో టార్చ్ లైట్లు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు విధిగా ఏర్పాటు చేసుకోవాలి. రెచ్చగొట్టే పోస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు.

మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో మరియు ఎలాంటి సమాచారమైన పోలీసు వారికి విధిగా తెలియపరచాలి. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు. విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను. పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు, కన్వీనర్లు, మండపాల నిర్వాహకులు, వివిధ సంఘాల నాయకులు, త్రీ టౌన్ ఎస్ఐ చంద్రయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషకాహారాలతోనే గర్భిణీలకు సంపూర్ణమైన ఆరోగ్యం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత**

**-మొగుళ్ళపల్లిలో ఘనంగా పోషణ అభియాన్ మాసోత్సవం**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారాలు తీసుకోవడంలోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత అన్నారు. మొగుళ్ళపల్లిలోని అంగన్వాడీ-1 సెంటర్ లో పోషణ అభియాన్ మాసోత్సవాలను అంగన్వాడీ టీచర్ బుర్ర అనిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో లభ్యమయ్యే పౌష్టికాహార పదార్థాలను గర్భిణీ స్త్రీలు సమయానికి సక్రమంగా తీసుకున్నట్లయితే ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనిస్తారన్నారు. అదేవిధంగా కొందరు గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో రక్తం సరిగా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని, అలాంటి ఇబ్బందులను అధిగమించాలంటే పౌష్టికాహారమైన అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు, అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను విధిగా తీసుకోవాలని, తద్వారా రక్తహీనత పూర్తిగా తగ్గిపోయి, శిశువులకు సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు స్వప్న, అరుణ, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్రాంత మున్నూరు కాపు ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం



**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని శాంతి మున్నూరు కాపు సంఘంలో విశ్రాంత మున్నూరు కాపు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థాయికి రూపొందించడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని కొనియాడారు. ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు గడ్డం అరవింద్ సార్, పట్టణ అధ్యక్షులు సాయిని అశోక్, సలహాదారులు నాల్చర్ రాజు,ఉపాధ్యక్షులు పోతుల అనిల్,కార్యదర్శి సచిన్, క్యాషియర్ నారం లింగురాం, దెర్పల్ అశోక్,చింతల హన్మండ్లు, దెర్పల్ గంగాధర్, కర్క అశోక్, హాజీ హన్మండ్లు, బొల్లి సహదేవ్, మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రత్నాపూర్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు!!



అక్షర విజేత ,శివంపేట. శివంపేట మండలంలోని రత్నాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఏ ఏ పీ సి చైర్మన్ నాగమణి శంకర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల వేణుగోపాలరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించేది ఉపాధ్యాయులే అని అన్నారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా అందించే అనిర్వచనీయమైన పాత్రను పోషిస్తున్నది కేవలం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఏ ఏ పీసీ చైర్మన్ నాగమణి శంకర్, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## మీకు అండగా నిలుస్తాం అధైర్య పడకండి

### – మాజీ మంత్రి సత్యవతి రాథోడ్





అక్షర విజేత మరిపెడ:- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని సీతారాంనాయక్ తండాలో ఆకేరువాగు వరద బాధితులను పరామర్శించి,వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో అకాల వర్షాలకు నష్టపోయిన వారి కుటుంబాలకు కిసాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్ నాయక్ ఆదేశాల మేరకు కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యావసర సరుకులు వస్తువులతో కూడిన ప్యాకింగ్లను నియోజకవర్గ ఏడు మండలాల ఇన్చార్జిల తో పాల్గొని ప్రజలకు అందజేశారు. అనంతరం సీతారాం నాయక్ తండాకు మాజీ మంత్రి,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తండాలో వరద వలన అపారనష్టం జరిగిందని,రైతుల భూములు వ్యవసాయానికి నాలుగు ఐదు సంవత్సరాల వరకు పనికిరాకుండాతయారు అయిందని వరిపంట నష్టం రైతులకు కన్నీళ్ళు మిగిల్చిందని,ఇళ్ళలో ఉన్న ధాన్యం తడిసి నష్టం వాటిల్లిందని, తండాకు ముఖ్యమంత్రి వచ్చి స్వయంగా చూసారు కాబట్టి మేము రాష్ట్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తున్నాం మీరు ఏదైతే వరద వలన నష్టపోయిన వారికి హామీ ఇచ్చారో వాటిని నెరవేర్చాలని కోరుతున్నాం,ఇక్కడ మనం ప్రాణ నష్టాన్ని అయితే కపాడుకోగలిగం కానీ బయటనుండి వచ్చిన అశ్విని,మోతిలాల్ మరణం బాధాకరం, సీతరంనాయక్ తండా లో ఉన్న ప్రజలకు సామాన్య పరిస్థితి వచ్చే వరకు వారికి రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు,ఆకెరువాగు ఒడ్డుకు గ్రామం ఉన్నందున ఇక్కడ ఉన్న ప్రజలు వారు కోరుకున్న చోట నివాసలు ఏర్పాటు చేయాలని వారికి ఒక కాలనీ కట్టించాలని,నష్టపరిహారం వారికి అందే విధంగా నేను కూడా వారి తరుపున అండగా ఉంటానని సత్యవతి రాథోడ్ అన్నారు,ప్రతి ఇంటికి పదివేలు ఇవ్వాలని,నష్ట పరిహారం సరిగ్గా అంచనా వేయాలని, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి వారికి మనోధైర్యం కల్పిస్తూ, వారి కష్ట సుఖలలో భాగమవుదాం అని అన్నారు.దాతలు, స్వచ్ఛంద సంస్థలు,ప్రజా ప్రతినిధులు,ముక్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దమనసు చాటుకోవలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.వారితో మాజీ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,మాన్యు ప్యాట్నీ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,నెహ్రూనాయక్, బాధే నాగన్న,జీవన్, నాగన్న,కొంపెల్లీ వేణుగోపాల్ రెడ్డి,రంగన్న,లింగమూర్తి, యాకూబ్ పాషా,పఠాన్,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రోటోకాల్ గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేర్పవలసిన అవసరం లేదు

### – సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ కు లేదు.

### –నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ లోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ నిన్నటి రోజున టిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ పై, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ, అవాకులు చివాకులు పేలుతున్నారని ఆయన అన్నారు. అయితే కౌడిపల్లి, హత్నూర మండలాలలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రోటోకాల్ గురించి ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్ ను విస్మరిస్తుంది అన్నట్లుగా మాట్లాడారని, ఈ నియోజకవర్గంలో ప్రోటోకాల్ ఆవుల రాజ్ రెడ్డికి ఏమాత్రం అవసరం లేదని ఈ విషయాన్న తనే నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులకు ఆవుల రాజు రెడ్డి స్వయంగా తెలిపారని, అధికారిక కార్యక్రమంలో నేను పాల్గొనని వారే స్వతగా తెలియజేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ స్థానిక ఎమ్మెల్యే పదేపదే ప్రోటోకాల్ విషయం తీసుకొని కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ పార్టీ నాయకులను బధలాం చేస్తున్నారని అన్నారు. ఇకపోతే ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి అధికారిక హోదా లేని, మాజీ ఎంపీపీలను, మాజీ జెడ్పిటిసి లను వేదికల పైన కూర్చున్న పెట్టి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారిచే పంపిణీ చేస్తున్నారని, మరి వారికి ఎలాంటి అధికారాలు ఉన్నాయో ఎమ్మెల్యేగారికే ఆ విషయాన్ని వదిలేస్తున్నామని శ్రీనివాస్ గుప్తా అన్నారు. మరి ఎవరు ప్రోటోకాల్ పాటిస్తున్నారు, ఎవరు పాటిస్తాలేరో ఎమ్మెల్యే గారి గుర్తు ఎరగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు చేశారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రోటోకాల్ విషయంలో ఏం చేశారు ప్రజలకు అందరికీ తెలుసునని, మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రం మొత్తం తిరిగి అనేక రకాల కార్యక్రమాలను ఆయన చేతుల మీదుగా ఇనాగ్రేషన్ చేశారని మరి ఆయనకు ఎలాంటి అధికారులు ఉన్నాయని ఒక సీఎం మాదిరిగా ఇనాగ్రేషన్ చేశారో తెలుపాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆయన సవాలు విసిరారు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ నాయకుల అహంకారానికి కాంగ్రెస్ పార్ట తెరదించింది కనుక ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా ఉండాలని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, మీకు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని ఈ సందర్భంగా వారు టిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం, సురేష్, రిజ్వాన్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అబిబ్ ఖాన్, ఉదయ్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత కొండపాక ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు పూల మాలలు వేసి జయంతి వేడుకలు జరిపారు.కొండపాక,దమ్మక్కపల్లి,మర్పడగ, దుద్దెడ వెలికట్ట తదితర పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరించారు. పలు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### –విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులే.

### –ప్రిన్సిపల్ అయిందాల రవీందర్



అక్షర విజేత మందమర్రి ఉపాధ్యాయ దినోత్సవాన్ని మందమరి పట్టణంలోని శివాని హై స్కూల్తో పాటు అన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులగ మారి పాఠాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా శివాని పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ రవీందర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ సమాజంలో ఉపాధ్యాయునికి ఎంతో విలువ ఉంటుందని ఉపాధ్యాయుడు సమాజానికి ఒక దిక్సూచిగా ఉండాలని ఆదర్శంగా ఉండాలని సూచించారు. భావితరాలకు మంచి పౌరులను తయారు చేసే వారే ఉపాధ్యాయులని పేర్కొన్నారు.ఉపాధ్యాయ వేషాదారుణలో విద్యార్థులు అందరిని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ ను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ లో పాల్గొన్న ఆర్ బి ఎల్ ఫ్యాక్టరీ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి కుల్కచర్ల మండల పరిధిలో తిరుమలాపూర్ గ్రామంలో చెదురుపల్లి లక్ష్మమ్మ దిన దిశ కర్మ ఆర్ బి ఎల్ ఫ్యాక్టరీ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక బ్యాంక్ చైర్మన్ కనకం మొగలయ్య మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ వికారాబాద్ జిల్లా యు టి ఎఫ్ అధ్యక్షుడు వెంకటరత్నం ఏ రాములు రామచంద్రయ్య నర్సింలు రమేష్ శంకర్ నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ బోర్ బావి మోటర్ మరమ్మతులకు మోక్షం



అక్షర విజేత పిట్లం బోరు బావి మోటర్ చెడిపోయిన విషయం తెలుసుకొని వెంటనే మరమ్మతులు చేయించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో పంచాయతీ పరిధిలో గల త్రి ఫేస్ మోటార్ చెడిపోయిన తరుణంలో వెంటనే దాన్ని గమనించి పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ నాయకులు జుపాల శంకర్ స్పందించి సిబ్బంది చేత వెలికి తీయించి మరమ్మతులు చేయించి దానినీ దింపించారు. ప్రజలకు మంచినీటి సౌకర్యాల కష్టం కలగకూడదు అనే ఉద్దేశంతో వెంటనే స్పందిస్తూ గ్రామంలోని ఏ మోటర్ చెడిపోయిన ఏ సమస్య ఉన్న వెంటనే స్పందిస్తూన్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ గౌరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపాల శంకర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందుకున్నా ఫణి కిషోర్.



**గోపాలపురం మండలం అక్షర విజేత,** విద్యార్థులకు క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందిస్తున్న శర్వాణి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాపాక పని కిషోర్ ను ఘనంగా సత్కరించారు. శర్వాణి హై స్కూల్ కరస్పాండెంట్ రాపాక పని కిషోర్ ప్రైవేట్ విద్యా సంస్థల కేటగిరిలో ఉన్నత ఉపాధ్యాయుల అవార్డు అందుకున్నారు. గురువారం తాడేపల్లిగూడెం డైమండ్ లైన్స్ క్లబ్ పేరిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేరు చర్ల మురళీకృష్ణ రాయ చేతుల మీదగా కాలువతో ఘనంగా సత్కారం పొందారు. రాపాక పని కిషోర్ ఉత్తమ ఉపాధ్యాయుడి గానే , కాకుండా సమాజానికి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా మురళీకృష్ణరాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్య ఎత్తారా సిబ్బంది, శర్వాణి హై స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు, బంధుమిత్రులు పనికిశోరును అభినందించారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**అక్షరవిజేత , దేవరకొండ** చందంపేటమండలంలోని కోరట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కంబాల పల్లి పి డబ్ల్యూ డి రోడ్డు నుండి కోరట్ల వరకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి మంజూరు అయినా రూ.80లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో హాజరై, సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్య ను శాలువాతో సత్కరించారు.

తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు

# సదుల్లా నరసింహులు కు నిత్యవసర సరుకులు అందజేయించిన!

## -మెదక్ ఎంపీ రఘునందన్ రావు!!



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండలం కేంద్రంలోనిపెద్ద గొట్టిముక్కల గ్రామానికి చెందిన సాదుల్లా నరసింహులు చిన్నతనములోనే తల్లిదండ్రులను కోల్పోయి ఉండడానికి ఇల్లు లేక, భూమి లేక, అనాధగా మారిన వైనం, పెద్ద గొట్టుముక్కల గ్రామపంచాయతీ లోని ఒక మూలన తన నివాసముగా ఏర్పాటు చేసుకొని జీవితం గడుపుతున్నాడు. ఇటీవల ప్రజా ప్రజా గొంతుక పత్రికలో వార్త చూసిన మెదక్ జిల్లా ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు మనసు చెల్లించి, మానవత్వం చాటుకొని సాదుల్లా నరసింహులు కు నిత్యవసర సరుకులు, మరియు ఆర్థిక సహాయం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ యువ నాయకుడు వంజరి శ్యామ్ గురువారం రోజున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నాపూర్ బిజెపి నాయకులు ఎరుకలి బిక్షపతి, గ్రామస్తులు రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చదువు విలువ తెలియజేసిన, మానవతా చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు



**గోపాలపురం మండలం అక్షర విజేత,** చదువు విలువ తెలియజేసిన మానవతా స్వచ్ఛంద సేవ మండల గౌరవ అధ్యక్షులు జొన్న గడ్డ, రాంబాబు తెలిపారు. గురువారం మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు గురుపూజోత్సవం వైస్ ప్రెసిడెంట్ ఎస్ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవతా గౌరవ అధ్యక్షులు జొన్నల గడ్డ, రాంబాబు మాట్లాడుతూ ఉన్నతమైన విద్యను అభ్యసించేందుకు పేదరికం కాకూడదు అని, విద్యార్థులకు కావలసిన సహాయ సహకారాలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తుంది అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతూ పేద విద్యార్థులను ఆర్థిక సహాయాలు సహకారాలు అందిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు అందించడం అభినందిస్తున్నా మన్నారు. చదువుకో లేని విద్యార్థులకు ఉన్నత విద్యకి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలకు అవసరమైన సౌండ్ బాక్సులు సుమారు 20 వేల రూపాయలు ఆర్థిక సాయంతో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎల్ రాజేశ్వర్ కి అందజేశారు. మానవతా ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో ఉత్తమ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, రాజంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా డి సంపూర్ణ విజయం. ను విద్యార్థులకు విలువతో కూడిన విద్యను బోధన ప్రణాళికాలతో భాగంగా సామాజిక సేవ మౌలిక వసతులు సేవలు మండలంలో పదవ తరగతిలో టాప్ ర్యాంకు సాధించినందుకు, గుర్తించి వారిని సాల్వాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన ఎం నిర్మలాను, (బైపిసి) ఎస్ స్పందన (ఎంపీసీ) విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి కుమారి, సుభాషిని, మానవత్వం మండల ప్రెసిడెంట్ పి సత్య కృష్ణ రెడ్డి, గెడ జోగేంద్ర ప్రసాద్, ఎస్ చంద్రశేఖర్, ఎల్ఐసి రామకృష్ణ, సిఆర్పి కొయ్య నాగరాజు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సర్వేపల్లి రాదథాకృష్ణ జయంతి

**-ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసిన విద్యార్థులు**




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నర్సాపూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (బాయ్స్) ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, శ్రేష్టమైనదిని, మహోన్నతమైనదని, ఇలాంటి వృత్తిని చేపట్టినందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీనవర్గాల, మైనార్టీ పేద విద్యార్థులు చదువుకుంటారని, వారు ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి కుటుంబానికి, ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, వెంకట్ రెడ్డి, సౌమ్య నాయక్, బాలకిషన్, శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, రమేష్, రాజు, సుచరిత, పుష్పలత, సునీత, ఇందిరా, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న మరిపెడ పోలీసులు

**-లక్ష రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిన మరిపెడ పోలీసులు..**

**- అభినందించినజిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్**



**అక్షర విజేత మరిపెడ:-** ఆకేరు వాగు ఉధృత్తికి మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామం తో పాటు, పరిసరాలు నీటిలో మునిగిపోయాయి
ఇళ్లలోకి నీరు చేరడంతో వస్తువులు తడిసి ముద్దాయి తీవ్రంగా నష్టపోయారు. బాధ్యత కుటుంబ సభ్యుల గోసను చూసిన మరిపెడ పోలీసులు స్పందించారు.
సహాయం చేయాలని అనుకున్నారు.. అనుకున్నదే తడవుగా కొందరి దాతల సహాయంతో లక్ష రూపాయల వరకు నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసి. ఉల్లేపల్లి గ్రామస్తులకు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ చేతుల మీదుగా మరిపెడ పోలీసులు ఉల్లేపల్లి గ్రామానికి చెందిన 130 మందికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు..
వరదలు తీవ్ర నష్టాన్ని మిగిలిచ్చాయన్నారు. మరిపెడ పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సైలు సతీష్ గౌడ్,సంతోష్, శిరోల్ ఎస్సై నగేష్ జిల్లాకాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**అక్షరవిజేత, దేవరకొండ** : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి నాయక్ ప్రసంగిస్తూ గురువులు ప్రత్యక్ష దైవాలని మహనీయుల త్యాగాలను మరువద్దని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష జీవితం అందరికీ




ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులకు ఎంటర్టైన్మెంట్ గేమ్స్ నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులు అధ్యాపకులందరినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర బృందంతో పాటు, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఆయన ఫోటోకు పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణ ఒక ,అధ్యాపకుడిగా,రాష్ట్రపతిగా, ఉప రాష్ట్రపతిగా వివిధ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుడిగా చేసిన సేవలను విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎన్ రామచందర్ తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ లాగా విద్యార్థులు కూడా చదువులో ఒక క్రమశిక్షణతో చదువు పైన శ్రద్ధ వహించి, మంచి కలలుగని వాటిని సాధించడానికి కృషి చేస్తే మీరు కూడా సర్వేపల్లి రాధాకృష్ణన్ లాగా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఫేక్ షాదుల్లా సార్ ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది .

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటేశం, రక్షణ కాంత్ ,రాజేందర్, శైలజ ,విజయ్ సార్, వెంకట సార్ మరియు . విద్యార్థులు పాల్గొన్నారు

# శివరాంపల్లి లో

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**-శివరాంపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన**

**-శివరాంపల్లి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి**



**అక్షర విజేత రాజేంద్రనగర్** శివరాంపల్లి లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. జడ్.పి. హెచ్.ఎస్ శివరాంపల్లి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శివరాంపల్లిలో గల పాఠశాలలలో వీకర్ సెక్షన్ ప్రైమరీ స్కూల్ దళిత బస్తి ప్రైమరీ స్కూల్ శివరాంపల్లి ప్రైమరీ స్కూల్ ఉన్నత పాఠశాల శివరాంపల్లి నాలుగు పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు దాదాపుగా 80 మంది ఉపాధ్యాయులని ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని కొనియాడారు. మంచి విద్యార్థిగా క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు నరసింహ చారి,సుదర్శన్, సుధాకర్, కృష్ణయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునీత, ప్రాథమిక పాఠశాల అధ్యక్షురాలు బద్దం అంజమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నా ఫోన్‌ని ట్యాప్ చేస్తోంది..!

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు..



**అక్షర విజేత తెలంగాణ** కాంగ్రెస్ ప్రభుత్వం తన ఫోన్‌ని ట్యాప్ చేస్తోందంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోని ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు పార్లమెంట్ సభ్యుడి ఫోన్‌ని సైతం ట్యాపింగ్ చేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ జరుగకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని.. రాష్ట్రంలో కేవలం 40శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. అదికూడా ఏకకాలంలో జరుగలేదన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఓడిపోయిన వారు చెక్కులు పంచుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్ పరిధిలో సీపీ ఫోన్ ట్యాప్ జరిగిన సమయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ఈ అంశంలో సీబీఐతో విచారణ జరిపించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులకు తాను ఓ బ్లాక్ బుక్‌ని సిద్ధం చేశానని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఆ అధికారులకు చీకటి రోజులేనని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు పెన్షన్లు పెంచుతామని సీఎం రేవంత్.. అధికారంలోకి మరిచిపోయారని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా, పెన్షన్ల పెంపుపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తుందని మండిపడ్డారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరికి పెన్షన్ ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ ఎందుకు పాటించడం లేదని.. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కుల పంపిణీ చేపట్టకపోతే హైకోర్టుకు వెళ్తానని హెచ్చరించారు.

# ఉచితంగా కంటి అద్దాల పంపిణీ



**అక్షర విజేత నిజాంసాగర్** కోటగిరి మండల కేంద్రంలో గురువారం లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ తేల రవి కుమారి యువసేన ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు 15 రోజుల క్రితం గ్రామంలోని బీడీ కారా?నాలో సుమారు 100 మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందికి కంటి అద్దాలు అవసరం ఉన్నట్లుగా కంటి వైద్యులు నిర్ధారించారు 22 మంది బీడీ కారా?నా మహిళలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో కంటి అద్దాలను తయారు చేయించి సుమారు పదివేల రూపాయల విలువచేసే కంటి అద్దాలను ఉచితంగా అందించారు రాబోయే రోజుల్లో పేద కుటుంబీకులు కంటి పరీక్షలు అవసరమున్న కంటి శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న కంటి అద్దాలు అవసరం ఉన్న అందజేస్తామని తెలిపారు మానవసేవయే మాధవ సేవ అన్న సంకల్పంతో యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అధ్యక్షులు తెల రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో బీడీ కారా?నా మహిళల యూనియన్ నాయకులు శకుంతల కళావతి లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ప్రధాన కార్యదర్శి లయన్ హనుమంతరావు పటేల్ కోశాధికారి లయన్ కప్ప సంతోష్ మాజీ వార్డు సభ్యులు అరుణ్ గౌడ్ బిజెపి నాయకులు గాండ్ల శ్రీను సభ్యులు లయన్ కొయ్యగురు శ్రీకాంత్ లయన్ యోగేష్ లయన్ వినోద్ పటేల్ చిత్తరి రాజు వడ్ల ఉమాకాంత్ మహిళలు పాల్గొన్నారు

## పట్టణంలోని న్యూ నలంద హై స్కూల్‌లో

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు





**అక్షర విజేత, తాండూరు** తాండూరు పట్టణంలోని న్యూ నలంద హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కరెస్పాండెడ్ చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పాధ్యాయులు గా పాత్ర నిర్వహించిన విద్యార్థులను వారి వారి బోధన ప్రతిభ ప్రదర్శించి విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పని చేయాలని, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, అంకిత భావం తో పని చేసే ఉపాధ్యాయులను సమాజం గుర్తిస్తుందని, భావి భారత నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ముందుగా ఉపాధ్యాయ బృందం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఉపాధ్యాయ బృందం కు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# దేశ భవిష్యత్ విద్యార్థులతోనే కెఎల్ఆర్

**-ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**

**-చిన్నతనంలోనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలి**

**మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసమే లీడ్ ఇండియా**

**అక్షర విజేత మహేశ్వరం** విద్యార్థులు చిన్నతనంలోనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సూచించారు. ఇవాళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.కేఎల్ఆర్ కు ఇష్టమైన విద్యార్థులతో మమేకం అయ్యారు.

దేశ భవిష్యత్, సమాజం, కుటుంబం అంతా మార్పు చెందాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమన్నారు. భవిష్యత్ లో ప్రపంచ యుద్ధాలన్ని ఆయుధాల కంటే సైబర్ నేరాలతోనే జరుగుతాయని జోస్యం చెప్పారు కేఎల్ఆర్.

ఏపీజే అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసమే లీడ్ ఇండియా పని చేస్తుందని.. ప్రభుత్వ బడులు, బీసీ - ఎస్సీ - ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థులకు లీడ్ ఇండియా కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా ఎడ్యుకేషన్ ంభవిష్యత్ పై అవగాహన కల్పించేందుకు నా జీవితాంతం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు లక్ష్మారెడ్డి.



ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సహా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు.

# బి వి ఆర్ ఐ టి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి 24 గంటల డి మాక్స్ హ్యా తన్ నిర్వహణ



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ మండలంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి 24 గంటల డీమాక్స్ హ్యాకథన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిసిఎన్ కన్సల్టెంట్ డెలివరీ హెడ్ దిబికర్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి 125 కళాశాల నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి మాక్స్ హ్యాకతన్ లో విద్యార్థులకు స్మార్ట్ ఎడ్యుకేషన్, స్మార్ట్ హెల్త్, స్మార్ట్ అగ్రికల్చర్ మీద సాంకేతిక పరిష్కార మార్గాలు రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఏటి విభాగ అధిపతి డాక్టర్ దశరథ రామయ్య, డీ మాక్స్ రవీంద్ర గురించి విద్యార్థులకు వివరించి తెలిపారు.

# నేను అనుకున్న గమ్యాన్ని చేరే దాకా శ్రమిస్తూనే ఉంటా : పడుగుల శివకుమార్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల సంపత్, రాజేశ్వరి ల కుమారుడు పాడుగుల శివకుమార్ వృత్తిరీత్యా వ్యాయామ ఉపాధ్యాయుడు. 2సంవత్సరాల నుండి హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్నాడు ఓ క్రీడాకారునిగా గడిచిన 2సంవత్సరాల నుండి ఆశించని ఫలితాలు రాలేదు అయినా బాధపడకుండా శ్రమించి తన వంతు కృషి చేసాడు. ఈ నెల 4వ తేదీ నారాయణగూడ ఓ ప్రైవేట్ పాఠశాలలో హైదరాబాద్ ఖోఖో అసోసియేషన్ సబ్ జూనియర్స్ బాలబాలికలకు ఎంపికలు జరిగాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శివకుమార్ పనిచేసే పాఠశాల నుండి ఏకంగా 2బాలురు 2బాలికలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ టీం కి ఎంపికయ్యారు. ఇలాంటి అద్భుతమైన ప్రతిభ కనబరిచే విధంగా తయారు చేసిన శివకుమార్ ను ఉపాధ్యాయుల బృందం అభిందనలు తెలిపారు. శివకుమార్ మాట్లాడుతూ.. ఓ మారుమూల ప్రాంతం నుండి హైదరాబాద్ కి వచ్చి హైదరాబాద్ టీం కి ఎంపిక అయ్యే విధంగా నన్ను ప్రోత్సహించిన మేనమామ గుత్తికొండ బాలకృష్ణ, కోచస్ సురేష్ పిఈటి, సదానందం, విశ్రాంత పిఈటి, విజేందర్ కృతజ్ఞతలు తెలిపాడు

# వరిలో కాండం తొలిచే పురుగు ( మోగి పురుగు) లింగకర్షక బుట్టల పై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ములుగు ఘణపూర్ మండలం గ్రామంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మరియు వ్యవసాయ శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యం లో భారతీయ వరి పరిశోదన సంస్థ వారు అభివృద్ధి చేసిన లింగాకర్శక బుట్టలు వినియోగంలో వరి సాగు చేసే అభ్యుదయ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మొగి పురుగు పర్యవేక్షణ మరియు నియంత్రణ కొరకు నెమ్మదిగా విడుదల చెసే ఎర కల్గిన లింగకర్షక బుట్టలను రైతుల పొలాల్లో పెట్టడం జరిగింది, ఈ సందర్బంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ మరియు ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ రైతులకు సూచనలు చేశారు.

ఖరీఫ్ లో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నది ఈ పురుగు వలన గింజ తాలు ఏర్పడి దిగుబడి పై ప్రభావం చూపే అకాశం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని నూతన పరిజ్ఞానం తో లింగకర్శక బుట్టలను అబివృద్ధి చేయడం జరిగింది, ఇవి పంట కాలం మొత్తం పురుగుల ఉధృతి తెలుసుకోవడం కోసం మరియు నివారణ కోసం వాడుకొవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతి రెడ్డి, రాంబాబు, సుధాకర్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం




**అక్షర విజేత కొండపాక** కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్నిపురస్కరించుకొని సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యా యులు బచ్చలి సత్తయ్య ముఖ్య అతిథి గా మండల తాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పిఎన్ఆర్ ట్రస్టు అధినేత పోల్కంపల్లి జయంతి నరేందర్ పాల్గొన్నారు విద్యార్థుల చేత పరేడ్ గౌరవ వందనాన్ని స్వీకరించి మండల తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి పరేడ్ విద్యార్థుల నమూనా ఆయుధాల గౌరవ వందనం స్వీకరించి క్రమశిక్షణకు మారుపేరుగా ఉంది అని కొనియాడారు

కార్యక్రమంలో పోల్కంపల్లి నరేందర్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల తహసిల్దార్ , మండల విద్యాధికారి ,ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పూలదండలు శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక మండల తహసిల్దార్ ఉపాధ్యాయులను శాలువాలు జ్ఞాపకాలతో సన్మానించి పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులు అందరికీ పెన్నులను బహుకరించారు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య మాట్లాడుతూ మండల తాసిల్దారు ఇలా ఘనంగా సన్మానించడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు

బొప్పాయిపల్లి విజయ్ కుమార్ కార్యక్రమానికి హాజరై గత సంవత్సరము పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున పదివేల రూపాయలు అందజేయడం జరిగింది. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరు కూడా కష్టపడి చదివి అధిక సంఖ్యలో 10 జీపీఏలు సాధించాలని ఆకాంక్షించారు

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య తాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నవనీత మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఐలయ్య మాజీ కో ఆప్షన్ నెంబర్ అజీముద్దీన్ స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నస్తీపూర్ లొ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ వరిగుంతం కృష్ణ**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ లోకానంద్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్యఅతిథిగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వరిగుంతం కృష్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఆయన కూడా ఒక గొప్ప అధ్యాపకుడిగా రెండవ దేశ రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలందించిన బహుముఖ ప్రజ్ఞశాలి అని కొనియాడారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేస్తున్నందుకు తనకు చాలా సంతోషంగ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు నస్తీపూర్ అంబేద్కర్ సంఘం యువత వరిగుంతం శ్రీనివాస్ ,ప్రవీణ్, శ్రీకాంత్ వరిగుంతం , లక్ష్మణ్, నీరుడు శివాజీ, గోవు శంకర్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



**అక్షర విజేత తెలంగాణ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

రాధాకృష్ణన్ గారి చిత్ర పటానికి పుష్పాలంకరణ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు

బయగాని రాంమోహన్ గారు ఉపాధ్యాయులని సన్మానించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాధాకృష్ణన్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పని చేయాలని, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, అంకిత భావం తో పని చేసే ఉపాధ్యాయులను సమాజం గుర్తిస్తుందని, భావి భారత నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని అన్నారు.గురుపూజోత్సవం సందర్భంగా విన్ మోటర్స్ మారుతి కారు షోరూం మరిపెడ వారు పాఠశాల కు విచ్చేసి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ గారిని, సీనియర్ ఉపాధ్యాయులు జనార్ధనా చారి లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహెదా, సురేష్ , బాబురావు, అనిత, రాజ కుమారి, సుధ, మంజుశ్రీ, పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మండలం కే. టి.అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** వైట్ హౌస్ మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి సమక్షంలో

సూర్యాపేట మండలం కే. టి.అన్నారం గ్రామం నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోడిదల శ్రీనివాస్ రెడ్డి,జంగం హుస్సేన్,కోడిదల వీరారెడ్డి, మైలారపు సతీష్,నిమ్మల సతీష్,కప్పల సంజీవ, ముస్కు పుణేష్ లు సందర్భంగా పార్టీలో చేరినవారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కురెల్లి శరభా చారి గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిదల ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంవిఎల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**- ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సహకరిస్తే, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు..**

**- భూపాలపల్లి కలెక్టరేట్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సహకరిస్తే, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని భూపాలపల్లి కలెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఐడివోసీ మీటింగ్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. మనం చదువు చెప్పే పిల్లల భవిష్యత్ మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఎంత విజ్ఞానవంతులైన విద్యార్థులను తయారు చేస్తే సమాజం అంత బాగుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బడుగు, బలహీన వర్గాల వారే ఉంటారని, వారికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఒకపేద కుటుంబం ఉన్నత కుటుంబంగా ఎదగాలంటే చదువు ఎంతో ముఖ్యమని, అలాంటి పేద విద్యార్థులకు ఉపాధ్యాయులే మంచి మార్గాన్ని చూపెట్టాలన్నారు. నేను(ఎమ్మెల్యే) 1981లో పదో తరగతి చదివినప్పుడు తనకు విద్యార్థి దశ నుండే ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉండేదని, తన గురువు కిష్టయ్య నువ్వు మంచి రాజకీయ నాయకుడు కావాలని ఆకాంక్షించారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పదో తరగతిలో తాను వేరే మార్గంలో వెళ్తుంటే నువ్వు ప్రజాసేవకుడు కావాలని అన్నారని, ఆ క్రమంలోనే 1989లో సర్పంచ్ గా ఎన్నికై ప్రజా జీవితంలోకి వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధ్యాయులు నేటి పిల్లలను ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, అందుకు విశేష కృషి చేయాలని పేర్కొన్నారు. పిల్లలను ఎంతో గౌరవంగా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రభుత్వం ఎన్ని కోట్ల నిధులైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పాఠశాలను దేవాలయాలుగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతిస్తుందని, ప్రభుత్వ లక్ష్యం, ఆశయం మేరకు మనందరం మెరుగైన సమసమాజభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కొంతవరకు పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేశామని, పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్స్ ఇచ్చామని పేర్కొన్నారు. మన జిల్లా మెరుగైన విద్యకు నాంది కావాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టి తీసుకురావాలని పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు ఇస్తే వాటిలో 3 కోట్ల 70 లక్షల గురుకుల పాఠశాలల అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు. విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యతని ఎన్ని నిధులైనా ఖర్చు చేసే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తరువాత గురువులకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. తన తల్లిదండ్రులు ఇద్దరు గురువులేనని అన్నారు. ఉపాధ్యాయులు ఎంతో విజ్ఞాన వంతులని సమజానికి దిక్సూచి అని అన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి రోల్ మోడల్ అని, విద్యార్థుల భవిష్యత్ తరగతిలో తీర్చి దిద్దే గురువుల రుణం ఎప్పటికి తీర్చుకోలేమని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 37 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

# సేవాలాల్ సేనలో యువత చేరికలు



**అక్షర విజేత పరిగి ఇంచార్జ్** ఈ రోజు వికారాబాద్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు జాటోవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా సేవాలాల్ సేన సలహాదారుడుగా కొర్ర బాలకృష్ణను అదేవిధంగా పరిగి నియోజకవర్గ సేవాలాల్ సేన కన్వీనర్ గా పాత్లావత్ భాస్కర్ ను,పరిగి తాలూకా సేవాలాల్ యువసేన కన్వీనర్ గా తులసి రామ్ సేవాలాల్ సేన వ్యవస్థాపన జాతీయ అధ్యక్షులు భూక్యా సంజు నాయక్,సేవాలాల్ సేన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి అజాయ్ నాయక్,రాష్ట్ర వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ హరినాథ్,రాజు నాయక్ ఆదేశానుసారంగా జిల్లా కార్యవర్గ సమక్షంలో జిల్లా అధ్యక్షుడి ద్వారా నియామపత్రం అందించాడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంతమంది తప్పుడు ప్రచారంతో మాకు వేరే మార్గంలో తీసుకెళ్లి ఎటువంటి రిజిస్ట్రేషన్ నంబర్ లేని నియమపత్రం అందించి తప్పుదారి వెళ్లే ప్రయత్నం చేశారు వాస్తవం తెలుసుకున్న తర్వాత సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్యా సంజు నాయక్ అని స్పష్టంగా తెలుసుకోవడం జరిగింది.మాకు ఫేక్ నియమ పత్రాలు ఎవరైతే అందించిరో అవి అవాస్తవం తేలింది.కాబట్టి మేమందరము భూక్యా సంజు నాయక్,అజాయ్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన వికారాబాద్ జిల్లా కార్యవర్గంలో పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో సేవాలాల్ సేన అనే సంఘం ఒకటే ఉందని ఈ సంఘానికి స్థాపన,నిర్మాణం చేసింది భూక్యా సంజు నాయక్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలకు,తాండలకు సంఘం ద్వారా జాతి కావాల్సిన సంక్షేమ పథకాలు జాతికి రావాల్సిన రాజ్యాధికారాన్ని తెలియపరుస్తున్నటువంటి ఏకైక వ్యక్తి సంజు నాయక్ అనవసరంగా రెండు సంఘాలని చెప్పి మా జిల్లాల్లో గొడవలు చేసే ప్రయత్నాలు చేయొద్దు ఇటువంటి చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా మేము హెచ్చరిస్తున్నాము సేవాలాల్ సేన ముఖ్యులు మాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి జాతి కోసం,రాజ్యాధికారం సంపాదించడం కోసం కృషి చేస్తామని తెలియజేస్తూ మా మీద నమ్మకంతో ఇచ్చినటువంటి సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంజు నాయక్ మరియు అజయ్ నాయక్ హరినాథ్,రాజు మరియు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మరియు ధర్మజాగరణ అధ్యక్షులు కిషన్ స్వామి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు,తాలూకా కన్వీనర్లు సేవాలాల్ సేన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల పుల్కల్ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ తల్లిదండ్రుల తర్వాత మొదటగా మనం కొలిచేది గురువులేనని తాను ఉపాధ్యాయునీగానే వుంటూ తమ విద్యార్థులను మాత్రం ఒక ఐఏఎస్ ఐపీఎస్ గాను ఇంజనీరింగ్ ఒక డాక్టర్ గా గాను ఎటువంటి కల్మషం లేకుండా ఒక ఉన్నత స్థానంలో విద్యార్థుల భవిష్యత్తును ఒక మంచి పూల బాటలో వేసేది ఒకే ఒక వ్యవస్థ ఉపాధ్యాయుని వ్యవస్థ అంటూ విద్యార్థినీ విద్యార్థులతో మీరు కూడా ఉపాధ్యాయులకు సహకరిస్తూ మంచి నడవడికను అలవరుస్తూ విద్య అనేది మనకున్నటువంటి చీకటిని తొలగించే ఆయుధంగా మార్చుకోవాలని వచ్చే అకాడమిక్ ఇయర్ లో వందకు వందశాతం ప్రోగ్రెస్ ని తీసుకురావాలని ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరుకుంటూ ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలో తెలంగాణ స్టూడెంట్ పరిషత్ టి ఎస్ పి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లంబాడి స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జీవన్ పాల్గొన్నారు

## వివాహ శుభకార్యం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత పిట్లం** వివాహ ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సత్యనారాయణ కూతురి వివాహ శుభ కార్యములో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జపాల శంకర్ నాయకులు మహేష్ గుప్తా రాజు హనుమాన్లు శంకర్ పాల్గొని ఆశీర్వదించారు . వారు మాట్లాడుతూ వధూవరులు దీవించారు.

# మరికల్ నూతన ఎంపీడీవోగా కొండన్న



**అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :** నారాయణపేట జిల్లా మరికల్ మండల నూతన ఎంపీడీవోగా కొండన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండన్నకు మర్యాదపూర్వకంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మరికల్ గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు.

**- ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సహకరిస్తే, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు..**

**-ఘనంగా న్యూ రవీంద్ర భారతి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం**



**అక్షరవిజేత ,పరిగి :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలో బండి వెల్కిచర్ల గ్రామంలో న్యూ రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ పాఠశాల సెక్రెటరీ వెంకట్ రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సార్ మా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి సమాజ మార్గదర్శకులు సమాజానికి మూల స్తంభం ఇలాంటి వ్యక్తులు గురువులు అలాంటి గురువులను సన్మానించడం గొప్ప విషయం అని కొనియాడారు తల్లిదండ్రులను జన్మనిస్తే ఉపాధ్యాయుడు జీవితం ఎలా బతకాలో జ్ఞానం ఇస్తాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఆంజనేయులు,మొగుయ్య మమత,ఝాన్సీ,చైతన్య తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత : దంతాలపల్లి, మహబూబాబాద్ ప్రతినిధి** దంతాలపల్లి మండలంలోని స్థానిక అక్షరాల హైస్కూల్లో స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సింగారపు యాకయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఎంతో ఆదర్శవంతమైనదని వారు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ దేశానికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్ కోఆర్డినేటర్స్ సుకన్య, పద్మ, నగీన, భవాని ఉపాధ్యాయులు అనిల్, సుజాత, స్వరూప, కావ్య, రమ, సైదమ్మ, అశోక్ రెడ్డి, అశోక్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి

**-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి**



అక్షర విజేత పటాన్చెరు ఇటీవల కురిసిన వర్షాల వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లడంతో ప్రజలు విష జ్వరాలతో మలేరియా, టైఫాడ్, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మెన్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోని బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ పొగ కొట్టించాలని అన్నారు.రోడ్లు, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవడం వల్ల పెద్ద ఎత్తున దోమలు రావడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు దుర్వాసనకు దోమ కాటుకు గురై విష జ్వరాలు వస్తున్నాయని అన్నారు. ఈ విషయం స్థానిక దావకానాలలో ప్రజలు వస్తున్న తీరును చూస్తే అర్థమవుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం మూలంగా ప్రజలు విష జ్వరాల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కి విన్నవించడం జరిగింది అన్నారు. వెంటనే దోమల నివారణకు, మురికి నీటి తొలగింపునకు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంకు ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులుజార్జ్, శ్రీనివాస్ రెడ్డి, వీరస్వామి, రామకృష్ణపాల్గొన్నారు.

## ఘనంగా గురుకులంలో గురు పూజోత్సవం

## తరగతి గదిలో తలరాత మార్చే.. విశ్వ గురువులకు వందనం... అభివందనం










అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:ఆదిలాబాద్ పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా ప్రిన్సిపల్ గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దినోత్సవాన్ని పురస్కరించుకొని చాత్రోపాధ్యాయులుగా పాత్ర నిర్వహించిన విద్యార్థులను వారి వారి బోధన అంశాలను పరిశీలించడం ఎందరో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. పలువురు ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి అజ్ఞానమనే అందాకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను పోషిస్తున్న మన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరొక్కసారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. విద్యార్థుల క్రమశిక్షణ మనస్సు స్థిరంగా వారి చదువుపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో భారత దేశ ఉత్తమ పౌరులుగా సమాజానికి సేవ చేయాలని సూచించారు కాలంతో పాటు ఈ పోటీ ప్రపంచంలో పలు రంగాలలో అభివృద్ధి సాధించాలని రాబోయే తరానికి మీరు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. నేటి చాత్రోపాధ్యాయుల పాత్ర ఎంతో అభినందనీయమని వారి బోధన పాఠాలు, వేషధారణ, చాలా తోటి వారికి చాలా ప్రేరణ కలిగించాయి. తరగతి గదిలోనే "టీచర్స్ మేక్ అల్ అదర్ ప్రొఫెషన్ పాసిబుల్" అని ఈ సందర్భంగా తెలియజేశారు. నేటి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా సృజన్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వివేకానంద, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ తేజ, డిప్యూటీ వార్డెన్ ఎం కరణ్, పలువురు ఉపాధ్యాయులుగా నిర్వర్తించారు. తదనంతరం విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల అందరిని సన్మానించి పండ్లు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవర్ధన్ వైస్ ప్రిన్సిపాల్, హరి రామ్ ,బాలకృష్ణ సురేష్, ఫణిందర్ గౌడ్, యోగేష్ దీక్షిత్, వెంకట స్వామి, శంకర్, సతీష్, జాహిద్ సరూప ,జ్యోతి, సృజన, సంతోష్, ఉపాధ్యాయులు, బోధినేతర సిబ్బంది రాజు, సురేఖ, చంద్రకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: భూపాలపల్లి నియోజకవర్గంలో గురువారం రోజున భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి విస్తృతంగా పర్యటించారు.భూపాలపల్లి మున్సిపాలిటీ, భూపాలపల్లి రూరల్, రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 191 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 1,91,22,156/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు .ముందుగా ముందుగా భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ మరియు భూపాలపల్లి రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 62 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 81 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. అనంతరం చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో మొత్తం 20 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. చివరగా మొగుళ్లపల్లి మండల ఎంపీడీవో ఆఫీస్ లో మొత్తం 28 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం అన్ని కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లుతెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలను కూడా మహిళల పేర్లమీదనే పంపిణీ చేస్తామన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు




అక్షర విజేత కొండపాక కొండపాక మండలం దుద్దెడలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను అధికారులు గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. త్రిసభ్య కమిటీ అధికారులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తహసిల్దార్ దిలీప్ నాయక్, పిహెచ్ సి వైద్యుడు శ్రీధర్ లు కలిసి వసతి గృహాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాలు కురుస్తుండడంతో ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పి ఆర్ ఏ ఈ తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# మురుమూర్ జిపిలో డైలీ వైద్య శిబిరలు



అక్షర విజేత వాజేడు ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాజేడు వైద్యాధికారి కొమరం మహేంద్ర ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో వైద్య శిబిరం,ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే, వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించాలని ఆదేశించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస, మాత శిశు సంరక్షణ వైద్యాధికారి యోహిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.చీకుపల్లి, మురుమూరు జడ్,బిజినపల్లి గ్రామాలలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.శిబిరంలో పరీక్షించుకున్న వారు 96, బాలింతలు, బాలింతలను పరీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ వైద్య అధికారి యోహిత,పల్లె దవాఖాన వైద్యాధికారి జ్ఞానస, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఏఎన్ఎం రాజేశ్వరి, కన్యాకుమారి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# చిలుక వాగును కబ్జాలను తొలగింపజేయాలి

**-జిల్లా కలెక్టర్ కు బిజెపి నాయకుల ఫిర్యాదు**



అక్షర విజేత, తాండూరు: :చిలుక వాగును కబ్జాలను తొలగింప చేసి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు బిజెపి నాయకుల ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. తాండూరు పట్టణంలోని చిలకవాగుని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కబ్జా కొరల నుంచి తాండూరు పట్టణ ప్రజలకు విముక్తి కల్పించాలని కోరారు. చిలక వాగును సహజసిద్ధంగా ఏ విధంగా ఉండెనో అదేవిధంగా చిలక వాగులు ఆధునికరించాలని కోరారు. రోడ్డును, నాలను, వాగును ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోని కబ్జా కొరల నుంచి చిలక వాగును సహజసిద్ధంగా ఏవిధంగా ఉండేదో అలాగే పునరుద్ధరించాలని కోరారు. చిలక వాగు ఆక్రమణల వల్ల తాండూర్ పట్టణం లోని ఐదు వార్డుల ప్రజలు జలదిబ్బంధంలో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు భారీగా కురిసిన సమయంలో ఇరుకుగా ఉన్న చిలుక వాగు ఉప్పొంగడంతో వర్షాకాలంలో చాలా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. హైదరాబాద్ రోడ్డు మార్గంలో కూడా దాదాపుగా జలాశయాన్ని తలపిస్తుందనీ, కావున కబ్జాల్లో ఉన్నటువంటి నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ కబ్జాదారుల నుంచి విడుదల చేసి ఎవరైతే కబ్జా చేసారో వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తాండూరు పట్టణ ప్రజలకు చిలక వాగు కబ్జాల నుంచి విముక్తి కల్పించాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు లలితక్క , జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సాహు శ్రీలత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, తాండూర్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, తాండూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, వార్డు కౌన్సిలర్లు బాలప్ప , బంటారం లావణ్య, పూజా రజనీకాంత్, తాండూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, పట్టణ మైనార్టీ మోర్చ అధ్యక్షులు షాబుద్దన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com